

ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి

ఏలూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అమరావతి జెఎసి రాష్ట్ర కోశాధికారి వి.వి.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం ఏలూరులోని స్థానిక రెవెన్యూ భవనంలో ఎపి జెఎసి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో ప్రకటించిన విధంగా సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇహెచ్‌ఎస్‌లో ఉన్న లోపాలను సరిదిద్దాలన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలు వస్తే ఇహెచ్‌ఎస్‌లో సక్రమంగా సేవలు అందట్లేదని వాపోయారు. వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఎపి జెఎసి ఏలూరు జిల్లా ఛైర్మన్ రమేష్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుంచి పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులను భాగస్వామ్యం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరినట్లు చెప్పారు. ఉద్యోగులు ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం దిగి వస్తుందన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రైతుల మాటేమిటీ..!

అర్బిట్రేషన్ పిటీషన్లపై తీర్పొచ్చినా అమలు కాని దుస్థితి

ఇంకా పలు అర్బిట్రేషన్ పిటీషన్లపై తీర్పు కోసం రైతుల నిరీక్షణ

బహిరంగ మార్కెట్‌కు, ప్రకటించిన పరిహారానికి పొంతన కరువు

ఏళ్లు గడుస్తున్నా గ్రీన్‌ఫీల్డ్ రైతులకు దక్కని న్యాయం

అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్‌ఎలు ప్రస్తావించేనా!

ప్రజాశక్తి - ఏలూరుప్రతినిధి

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఏళ్లు గడుస్తున్నా న్యాయం జరగని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం సరిపోదని, తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతులు ఐదేళ్ల నుంచి ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. పలు గ్రామాల్లో ఎకరాకు రూ.12.50 లక్షలు, మరికొన్నిచోట్ల ఎకరాకు రూ.17 లక్షలు, ఇంకొన్ని చోట్ల ఇంకోలా పరిహారం ప్రకటించిన పరిస్థితి ఉంది. బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.40 లక్షలకుపైగా పలుకుతున్న పొలాలకు అతితక్కువ పరిహారం ఇవ్వడాన్ని ఆది నుంచి రైతులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అదిగోఇదిగో అనడం మినహా రైతులకు న్యాయం చేసిన పరిస్థితి లేకుండాపోయింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేసిన నేతలు ప్రస్తుతం ఎంఎల్‌ఎలుగా ఉండి తమ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే చింతలపూడి, టి.నరసాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి మండలాల్లోని 31 గ్రామాల మీదుగా వెళ్తోంది. ఈ గ్రామాల్లో మొత్తం 1100 ఎకరాల భూమిని రైతుల నుంచి తీసుకునేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. భూములు ఇవ్వడానికి తమకు ఎటువంటి అభ్యంతరమూ లేదని, న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతులు అడుగుతున్నా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకుండాపోయింది. పనులను అడ్డుకోవడం నుంచి కలెక్టరేట్ వద్ద ఆందోళనలు వంటి ఎన్నో కార్యక్రమాలు రైతులు చేశారు. చివరికి జిల్లా కలెక్టర్ కోర్టులో ఆర్బిట్రేషన్ పిటీషన్ వేయడం సైతం జరిగింది.

జిల్లా కలెక్టర్ కోర్టులోనూ దక్కని న్యాయం

పరిహారం విషయంలో న్యాయం చేయాలని చింతలపూడి ప్రాంత రైతులతోపాటు జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి వంటి గ్రామాలకు చెందిన రైతులు కలెక్టర్ కోర్టులో ఆర్బిట్రేషన్ పిటీషన్లు దాఖలు చేశారు. ఎట్టకేలకు చింతలపూడి ప్రాంత రైతులకు సంబంధించి పిటీషన్లపై తీర్పు సైతం వచ్చింది. గతంలో ప్రకటించిన రూ.17 లక్షల పరిహారానికి మరో రూ.3.80 లక్షలు కలిపి రూ.20.80 లక్షలు ఇచ్చేవిధంగా కలెక్టర్ కోర్టులో తీర్పు వచ్చింది. తీర్పు ఇచ్చి రోజులు గడుస్తున్నా ప్రకటించిన పరిహారం అమలుకు మాత్రం నోచుకోలేదు. ఇక్కడ ప్రకటించిన పరిహారంపైనా రైతులు తీవ్ర అసంతృప్తిలోనే ఉన్నారు. దేవులపల్లి గ్రామానికి సంబంధించి కలెక్టర్ కోర్టులో ఉన్న ఆర్బిట్రేషన్ పిటీషన్లపై తీర్పు కోసం రైతులు ఎదురుచూస్తూనే ఉన్నారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో చింతలపూడి, పోలవరం ఎంఎల్‌ఎలు గ్రీన్‌ఫీల్డ్ తమ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

తీర్పొచ్చినా పరిహారం ఇవ్వలేదు

నల్లమోతు రవి, గ్రీన్‌ఫీల్డ్ బాధిత రైతు, చింతలపూడి

కలెక్టర్ కోర్టులో వేసిన ఆర్బిట్రేషన్ పిటీషన్‌కు సంబంధించి తీర్పు వచ్చి చాలా రోజులైంది. ముందుగా ప్రకటించిన ఎకరాకు రూ.17 లక్షల పరిహారానికి రూ.3.80 లక్షలు అదనంగా కలిపి ఇవ్వాలని తీర్పు వచ్చింది. ఇప్పటి వరకూ ప్రకటించిన పరిహారం ఇవ్వలేదు. ప్రకటించిన పరిహారం సైతం బహిరంగ మార్కెట్ ప్రకారం చాలా తక్కువే.

ఆర్బిట్రేషన్ పిటీషన్లపై తీర్పు కోసం ఎదురుచూస్తున్నాం

కొట్టు కనక నరసింహారావు, దేవులపల్లి

దేవులపల్లి గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భూములిచ్చిన రైతులకు ఎకరాకు రూ.12.50 లక్షలు ఇచ్చారు. పరిహారం పెంచాలని కలెక్టర్ కోర్టులో ఆర్బిట్రేషన్ పిటీషన్ వేశాం. ఇంకా తీర్పు కోసం ఎదురుచూస్తున్నాం. రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

కలెక్టర్ కోర్టు తీర్పును అమలు చేయాలి

కె.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భూములిచ్చిన రైతులు జిల్లా కలెక్టర్ కోర్టులో వేసిన ఆర్బిటేషన్ పిటీషన్లపై ఇచ్చిన జడ్జిమెంట్‌ను వెంటనే అమలు చేయాలి. పరిహారం పెంపు విషయంలో రైతులకు పెద్దగా న్యాయం జరగని పరిస్థితి ఉంది. బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.40 లక్షలు వరకూ పలుకుతోంది. గ్రీన్‌ఫీల్డ్ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు టౌన్



డిఆర్‌ఒకు వినతిని అందిస్తున్న నాయకులు

మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఇంజినీరింగ్ విభాగం సిబ్బందికి హెల్త్ అలవెన్సులు అమలు చేయాలని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు జిఒ నెంబర్ 7 ప్రకారం కనీస వేతనాలు, ఆదివారం, పండుగ సెలవులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికలకు ముందు మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు ఇచ్చిన హామీలు నాలుగేళ్లుగడిచినా నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇంజినీరింగ్ విభాగం వర్కర్లకు హెల్త్ అలవెన్సులు అమలు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు జిఒ నెంబర్ ఏడు ప్రకారం రూ.18,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ రద్దు చేయాలన్నారు. అశుతోష్ మిశ్రా కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేలు మాత్రమే ఇస్తోందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు 40 వేల మంది నెలకు రూ.ఐదు వేలు చొప్పున నష్టపోతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు నిరవధిక సమ్మె చేపడతారని హెచ్చరించారు. అనంతరం ఏలూరు అధ్యక్షులు లావేటి కృష్ణారావు, జంగారెడ్డిగూడెం కార్యదర్శి బి.బాలరాజు, క్లాప్ ఆటో డ్రైవర్ల నాయకులు బట్టు సుగుణరావు, పుష్పరాజు, గణేషులు, బండి భవానీ మాట్లాడారు. ఈ ధర్నాకు సిఐటియు ఏలూరు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి వి.సాయిబాబు, పంతం నాగరాజు, తానంకి జార్జి, కారు దుర్గారావు, బంగారు వెంకటేశ్వరరావు, ఎ.ఏసురత్నం, ఎం.గోపి, వి.రాము, పి.సారయ్య, జయకుమార్, మరియన్న, నాగమణి, కాంతమ్మ, బంగారు లక్ష్మీ, అల్లం జ్యోతి, జి.లక్ష్మణరావు, వేల్పుల రాజు, కొత్తపల్లి ఉష, కొత్తూరు లక్ష్మణరావు, మండల అప్పల స్వామి నాయకత్వం వహించారు. అనంతరం వినతి పత్రాన్ని డిఆర్‌ఒ ఎవిఎస్ఎన్.మూర్తికి అందజేశారు.

ఫిర్యాదు బాక్సుల తరలింపును ఉపాధ్యాయులకు అప్పగించొద్దు

ఏలూరు: పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సులను ప్రధానోపాధ్యాయుల చేత మండల కేంద్రాలకు తెప్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్, ప్రధాన కార్యదర్శి పివి.నరసింహారావు తెలిపారు. తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిర్యాదుల బాక్సులను మండల, పట్టణ విద్యాశాఖ అధికారులు తరచూ వాటిలో ఉన్న వినతులను పరిశీలించే క్రమంలో ఆ బాక్సులను ప్రధానోపాధ్యాయులు మండల, పట్టణ తహశీల్దార్ కార్యాలయాలు లేదా మండల విద్యాశాఖ కార్యాలయాలకు తీసుకురమ్మని పురమాయిస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ఫిర్యాదుల బాక్సులకు సంబంధించిన బాధ్యత, దానికి సంబంధించిన మూడు తాళాల్లో ఒకటి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, రెండోది సచివాలయ మహిళా పోలీస్, మూడోది ఆ పాఠశాల ప్రాంత సిఆర్‌పి దగ్గర ఉంటాయని, ఆ బాక్సుల్లో ప్రధానోపాధ్యాయుల మీద ఏమైనా ఫిర్యాదులుంటే వారు పాఠశాలలకు వచ్చి బాక్సులు తీసి ఫిర్యాదులను నమోదు చేసుకుని అది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాదుల బాక్సులను ప్రధానోపాధ్యాయుల గదికి లేదా ప్రధానోపాధ్యాయులు కూర్చునే చోటుకి సమీపంలో కూడా ఏర్పాటు చేయకూడదనేది ప్రభుత్వ నిబంధన ఉందన్నారు. ఎందుకంటే విద్యార్థులు పాఠశాలకు సంబంధించిన పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాల మీద ఫిర్యాదు చేయాలనుకున్నప్పుడు ప్రధానోపాధ్యాయుల ఎదుట ఫిర్యాదు చేయడానికి ఇబ్బంది పడతారని, ఈ బాక్సులను ప్రధానోపాధ్యాయులకు దూరంగా ఏర్పాటు చేయాలని నిబంధనలు చెబుతున్నాయన్నారు. ఈ బాధ్యతను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లేదా సచివాలయ మహిళా పోలీస్ లేదా సిఆర్‌పిలకు అప్పగించాలని సూచించారు.

అంటుమొక్కలతో అధిక దిగుబడి

జంగారెడ్డిగూడెం: జీడి మామిడి తోటల్లో ముదురు మొక్కల స్థానంలో మేలైన జీడి అంటు మొక్కలు వేయడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని వైఎస్‌ఆర్ హార్టీకల్చర్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ టి.జానకీరామ్ సూచించారు. శుక్రవారం స్థానిక రోటరీ క్లబ్ హాలులో బాపట్ల జీడి మామిడి పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో జీడి సాగుపై జిల్లాస్థాయి శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా జానకీరామ్ మాట్లాడుతూ శాస్త్రీయ విధానంలో జీడి మామిడి సాగు, ఆదర్శ రైతులు అవలంభిస్తున్న సాగు విధానాలను అనుసరించడం ద్వారా అధిక ఉత్పత్తిని సాధించవచ్చన్నారు. యూనివర్సిటీ రూపొందించిన అంటు మొక్కలను నాటడం ద్వారా అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. హెక్టారుకు 1600 - 2000 కేజీల వరకూ దిగుబడి సాధించొచ్చన్నారు. విస్తరణ సంచాలకులు కరుణశ్రీ మాట్లాడుతూ బిపిపి -5,6,7 బిపిపి -9 అంటుముక్కలతో అధిక దిగుబడి వస్తుందన్నారు.

ఇంటర్ పరీక్షలకు 95 శాతం మంది హాజరు

ఏలూరు టౌన్: శుక్రవారం జరిగిన జూనియర్ ఇంటర్ ఇంగ్లీష్ - 1 పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 95 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా 106 కేంద్రాల్లో 36,296 మంది విద్యార్థులకు 34,483 మంది హాజరయ్యారు. ఏలూరు జిల్లాలో 39 కేంద్రాల్లో 13,703 మంది విద్యార్థులకు 12,895 మంది హాజరయ్యారు. 810 మంది గైర్హాజరయ్యారు. 11,609 మంది జనరల్ విద్యార్థులకు 11,129 మంది హాజరయ్యారు. 2096 మంది ఒకేషనల్ విద్యార్థులకు 1766 మంది హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలో 52 కేంద్రాల్లో 15,635 మంది జనరల్ విద్యార్థులకు 15,113 మంది, 1770 మంది ఒకేషనల్ విద్యార్థులకు 1535 మంది హాజరయ్యారు.

పకడ్బందీగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

ఏలూరు: జిల్లాలో పదోతరగతి (రెగ్యులర్, ఓపెన్ స్కూల్), ఇంటర్ (ఓపెన్ స్కూల్) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్.మూర్తి అన్నారు. శుక్రవారం డిఆర్ఒ ఛాంబర్‌లో పదోతరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పదోతరగతి పరీక్షలు ఏప్రిల్ మూడో తేదీ నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకూ 120 కేంద్రాల్లో జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పదోతరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఏప్రిల్ మూడో తేదీ నుండి ఏప్రిల్ 17వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పదోతరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఆరు సెంటర్లు, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 11 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పదోతరగతి రెగ్యులర్, ఒకసారి పరీక్ష తప్పినవారు 26,217 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పదోతరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు 1307 మంది విద్యార్థులు, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 2392 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా పత్రాలను స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్షా కేంద్రాలకు తరలింపు నుండి పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను తిరిగి తపాలా కార్యాలయాలకు చేర్చేవరకూ ప్రతిదశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

దారుణం

తరగతి గదిలో ఫ్యాన్లు ధ్వంసం చేశారని విద్యార్థులపై ఉపాధ్యాయుల దాష్టీకం

అనంతరం పోలీస్ స్టేషన్‌లో అప్పగింత

తల్లిదండ్రుల ఆందోళన

విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న తల్లిదండ్రులు



తొడపై గాయం చూపుతున్న విద్యార్థి

పాఠశాలలో ఫ్యాన్లు ధ్వంసం చేశారనే కారణంతో తొమ్మిదో తరగతి విద్యార్థులు ముగ్గురిని ఆ పాఠశాల ఉపాధ్యాయులు మందలించి పోలీస్ స్టేషన్‌కు తరలించి దండించిన ఘటనపై ఆ విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై శుక్రవారం స్థానిక జెడ్‌పిహెచ్ బాలుర హై స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జెడ్‌పిహెచ్ బాలుర హైస్కూల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు రోజూవారి మాదిరిగానే గురువారం పాఠశాలకు వెళ్లారు. తరగతి గదిలో ఫ్యాన్ రెక్కలు ధ్వంసం చేశారనే కారణంతో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, విజయ్‌ప్రకాష్ ముగ్గురు విద్యార్థులను మందలించి, దండించారు. అలాగే మహిళా పోలీస్‌కు సమాచారం అందించారు. అయితే ఆమె అందుబాటులో లేకపోవడంతో ముగ్గురు విద్యార్థులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. పాఠశాల సామగ్రిని ధ్వంసం చేసిన విషయాన్ని వివరించారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు విద్యార్థులను పోలీస్ స్టేషన్ సెల్‌లో ఉంచి ఓ కానిస్టేబుల్ కర్రతో చేతులు, తొడలపై కొట్టారని విద్యార్థులు తెలిపారు. అలాగే మరుగుదొడ్లు శుభ్రం చేయించే ప్రయత్నం చేయగా సరిపడు నీరు లేకపోవడం వల్ల ఆ పని చేయలేదని వివరించారు. మధ్యాహ్నం భోజనానికి కూడా పంపలేదని వాపోయారు. సాయంత్రం ఏడు గంటలకు విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన, హామీ మేరకు విడిచిపెట్టారని తెలిపారు. అలాగే పోలీస్ కానిస్టేబుల్ కర్రతో కొట్టడం వల్ల కాలు వాపు వచ్చిన విద్యార్థిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించామని తల్లిదండ్రులు తెలిపారు. దీనిపై ఎంఎల్‌సి నమోదు చేసినట్లు ఆ విద్యార్థి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై ఉపాధ్యాయులను నిలదీశారు. తమ పిల్లలు పొరపాటు చేస్తే తమకు చెప్పకుండా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడంపై మండిపడ్డారు. తమ పిల్లలు జరిగిన అవమానానికి మనస్తాపం చెంది అఘాయిత్యానికి పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంఇఒ విచారణ

విద్యార్థులను అమానుషంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై మండల విద్యాశాఖ అధికారి బి.రాముడు విచారణ చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను దండించడం, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించడం సరికాదని తెలిపారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎవరూ తనకు ఎలాంటి సమాచారమూ తెలియజేయలేదన్నారు. ఈ సంఘటనపై సంబంధిత ఉపాధ్యాయులను అడిగితే పాఠశాలలో ఫ్యాన్లను కొందరు విద్యార్థులు ధ్వంసం చేస్తున్నట్లు చెప్పారన్నారు. ఈ వ్యవహారంలో అనుమానితులుగా ఉన్న ముగ్గురు విద్యార్థులను మందలించి కౌన్సెలింగ్ ఇప్పించడానికి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లామని సంబంధిత ఉపాధ్యాయులు బదులిచ్చారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంఇఒ తెలిపారు.

విద్యార్థులను పోలీస్ స్టేషన్‌లో ఉంచిన సంఘటనపై స్థానిక తహశీల్దార్ స్లీవజోజి విచారణ చేపట్టారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు తహశీల్దార్ బాధిత విద్యార్థి కుటుంబాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ఫ్యాన్ రెక్కలు ధ్వంసం చేశారనే కారణంతో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, విజయ ప్రకాష్ తమను కొట్టారని విద్యార్థులు తెలిపారు. అంతేకాక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఓ కానిస్టేబుల్ కర్రతో కొట్టారని తహశీల్దార్‌కు వివరించారు. ఓ విద్యార్థి తన తొడకాలిపై ఉన్న గాయాన్ని చూపించారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని తహశీల్దార్ తెలిపారు.

విద్యార్థులను నిర్బంధించలేదు :డిఎస్‌పి

విద్యార్థులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించలేదని డిఎస్‌పి కెవి.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఈ సంఘటనపై స్పందిస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను పోలీస్ స్టేషన్లో ఉంచినట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కేవలం విద్యార్థులకు అవగాహన మాత్రమే కల్పించారని తెలిపారు. ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేస్తారన్న భయంతో విద్యార్థులు అలా ఆరోపించారని వివరించారు. స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వలేదని, కేసు నమోదు చేయలేదని స్పష్టం చేశారు. సమా వేశంలో సిఐ బాలసురేష్ బాబు, ఎస్ఐ సాగర్‌బాబు పాల్గొన్నారు.

సిపిఎం పోరాట ఫలితమే

మరో 10 గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

ప్రజాశక్తి - ఏలూరు

సిపిఎం పోరాట ఫలితంగానే కుక్కునూరు మండలంలో మరో 10 గ్రామాలకు ఆర్అండ్ఆర్ అమలు చేయబోతున్నట్లు అధికారులు ప్రకటించారని ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు లెవిల్ కుక్కునూరు మండలంలో ఎనిమిది గ్రామాలు, వేలేరుపాడు మండలంలో 17 గ్రామాలకు మాత్రమే ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ వర్తింపజేసినట్లు తెలిపారు. వాస్తవానికి సిపిఎం ఎప్పటి నుండో కాంటూరుతో సంబంధం లేకుండా ప్రతిఏటా కుక్కునూరు మండలంలో 35 గ్రామాలకుపైగా నీట మునుగుతున్నాయని, వీటన్నింటికీ ఆర్అండ్ఆర్ వర్తింపచేయాలని పలుమార్లు ఆందోళనలు, రాయభారాలు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇస్తూ తమ నిరసన తెలియజేశామన్నారు. ముంపు జాబితా ప్రకారం చూస్తే 45.72 కాంటూరు లెవిల్లో ఉన్న పలుగ్రామాలు ఏటా భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు చేరగానే ముంపునకు గురవుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ఈ పరిస్థితిని గ్రహించిన సిపిఎం అనేక పర్యాయాలు ప్రభుత్వాలకు, అధికారులకు తెలియజేస్తుందని, ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో కాకున్నా కుక్కునూరు మండలంలో మరో పది గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడానికి ప్రయత్నాలు చేయడం హర్షణీయమన్నారు. కుక్కునూరు మండలంలోని కౌండిన్యముక్తి, మాధవరం, బెస్తగూడెం, ఆంబోతులగూడెం, చెరువుకొమ్ముగూడెం, రావిగూడెం, ఎల్లప్పగూడెం, యర్రబోరు, గుండంబోరు, ముత్యాలమ్మపాడు గ్రామాలను గుర్తించారని తెలిపారు. ఈ గ్రామాలే కాకుండా ఇంకా పలు గ్రామాలు గోదావరి వరద ముంపునకు గురవుతున్నాయని, ఆ గ్రామాల్లోని నిర్వాసితులు పోలవరం ప్రాజెక్టు పూర్తయితే పూర్తిగా తమ ఉనికిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాలను గుర్తించాలని, ముంపునకు గురయ్యే అన్ని గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపచేసి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పునరావాసం కాలనీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, నష్టపరిహారం పూర్తిగా చెల్లించి ఆ తర్వాతే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని కోరారు.

కుక్కునూరు : సిపిఎం పోరాట ఫలితంగా 41.15 కాంటూర్ పరిధిలో అదనంగా పది గ్రామాలను ప్రభుత్వం చేర్చబోతుందని సిపిఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు తెలిపారు. సుందరయ్య భవనంలోని ప్రజాసంఘాలు కార్యాలయంలో శ్యామల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడారు. గత కొన్నేళ్లుగా సిపిఎం ఆధ్వర్యంలో రిలే దీక్షలు, పాదయాత్రలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, రోడ్ నిర్బంధాలు, బంద్‌లు చేస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జీ సైతం నిర్వాసితుల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి నిర్వాసితుల గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, మేడిపల్లి బాబు, షేక్ వలిపాషా, కోట రామలక్ష్మి, పులదాసు రమేష్, పట్ల లక్ష్మయ్య, షేక్ మహబూబ్ పాషా పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పులు.. మినుము రైతుల్లో గుబులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

వాతావరణ మార్పులకు మినుము రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో తేలికపాటి వర్షపు జల్లులు పడ్డాయి. దీంతో మినుము రైతులు కంగారుపడుతున్నారు. పంటను రక్షించుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. మండలవ్యాప్తంగా 12 వేల ఎకరాల్లో రైతులు మినుము సాగు చేపట్టారు. 80 శాతం పైగా రైతులు మినుము తీత, నూర్పిళ్లు పూర్తి చేశారు. మిగిలిన 20 శాతం రైతులు తీతలు తీస్తున్నారు. ప్రస్తుతం కొన్ని చేలల్లో మినుము పైరు పనపై ఉంది. ఈ తరుణంలో ఉరుములతో చిరుజల్లులు పడటంతో రైతులు చేలల్లో ఉన్న పైరును రక్షించుకునే పనులు చేపట్టారు. పనలను కూలీలతో ఒకచోట గుట్టగా వేయించి తడిసిపోకుండా పరదాలు కప్పుతున్నారు. మండలంలోని వడాలి, ముదినేపల్లి, చినపాలపర్రు, కోడూరు, పెదపాలపర్రు తదితర గ్రామాల్లో మినుము పైరు చేలల్లో పనలపై ఉంది. ఈ తరుణంలో వర్షపు చినుకులు పడటంతో రైతులు హైరానా పడుతున్నారు. పలుచోట్ల యంత్రాలతో పైరును హడావుడిగా నూర్పిళ్లు చేస్తున్నారు.

ముసునూరు : వాతావరణ మార్పులతో కురుస్తున్న వర్షాలకు మండలంలోని పొగాకు రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షానికి పంట పాడవుతుందనే భయంతో కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

ఉద్యమానికి ఉద్యోగులు సమాయత్తం కావాలి

ఏలూరు టౌన్: ఎపి జెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగులను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు శుక్రవారం జిల్లాలో ఎపి జెఎసి అమరావతి జిల్లా అధ్యక్షులు కె.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ నాయకులు పర్యటించారు. ఏలూరులోని ఆర్‌టిసి గ్యారేజ్, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, డిఆర్‌డిఎ, ఏలూరులో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. అక్కడ ఉద్యోగులను కలిసి ఉద్యమంలో ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. ఇతర సంఘాల వారిని కూడా ఉద్యమంలో కలిసి రావాలని ఆహ్వానించారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి వచ్చేనెల ఐదో తేదీ వరకూ నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరై నిరసన తెలిపాలని, ఏప్రిల్ 21వ తేదీ నుంచి వర్క్ టు రూల్ పాటించాలని కోరారు. ప్రభుత్వం నెలాఖరులోగా బకాయిలు రూ.మూడు వేల కోట్లు చెల్లిస్తామని ఒప్పందం చేసిందన్నారు. వాటితో పాటు సిపిఎస్ రద్దు, ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.2600 కోట్లు కూడా చెల్లించాలని రమేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ఇన్‌సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులకు సంబంధించి డిఎ, ఎరియర్స్, పిఆర్‌సి ఏరియర్స్ ఎంత మొత్తం ఏ విధంగా చెల్లిస్తారో షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు పరచాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతభత్యాలు పెంచాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రెగ్యులైజేషన్‌లో జరిగిన జాప్యం, తొమ్మిది నెలలను ఇన్‌సర్వీస్‌గా ప్రకటించి దానికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలన్నారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఎను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమరావతి జెఎసి రాష్ట్ర కోశాధికారి మురళీకృష్ణ నాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి.కిషోర్‌కుమార్, కె.రమేష్ కుమార్, జనరల్ సెక్రటరీ బి.రాంబాబు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి ఎ.ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ నిరాశాజనకం

జిల్లావాసుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్ర బడ్జెట్ కార్మికులను తీవ్ర నిరాశపరిచిందని సిఐటియు ఏలూరు జిల్లా కమిటీ విమర్శించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మిక శాఖకు గత సంవత్సరం కేటాయింపుల కంటే రూ.400 కోట్లు తగ్గించారని తెలిపారు. గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.రెండు వేల కోట్లు ఖర్చు చేయలేదని విమర్శించారు. ఈ సంవత్సరం కూడా గత కేటాయింపులు కంటే తగ్గించడం అన్యాయమన్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ఊసు కూడా లేదని విమర్శించారు. లేబర్ వెల్ఫేర్ ఫండ్, భవనిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి కార్మికులకు ద్రోహం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి తగిన కేటాయింపులు లేవని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ శాఖకు కేటాయింపులు గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.రెండు వేల కోట్లు కోత పెట్టారన్నారని తెలిపారు. వ్యవసాయరంగంలో కీలకమైన సాగునీటికి కేటాయింపులు పెరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్‌లో కనీసం 15శాతం పెంచాలని కోరారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ ప్రకారం బడ్జెట్‌లో ఎక్కడా కేటాయింపులు లేవన్నారు. పశుపోషణను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం రెండేళ్లుగా పాడి పశువులకు బీమా చెల్లించలేదని పేర్కొన్నారు. మెట్టప్రాంతాల్లోని రైతులకు మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించేందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ధరల స్థిరీకరణకు రూ.3000 కోట్లు కేటాయించినా రాష్ట్ర అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు.

పట్టణ ప్రాంతాల అభివృద్ధిని బడ్జెట్లో విస్మరించారని పట్టణ ప్రాంతాల అభివృద్ధి కమిటీ నాయకులు పి.కిషోర్ విమర్శించారు. రాష్ట్రంలో 124 మున్సిపాలిటీలుంటే, ప్రత్యేకించి కనీసం పట్టణ ప్రాంతాలు మురికివాడల ప్రజల అభివృద్ధికి బడ్జెట్‌లో ఎలాంటి నిధులూ కేటాయించలేదన్నారు. పైగా ఇప్పటికే పట్టణాల్లో ఆస్తి, ఇంటి పన్ను, కుళాయి పన్నులను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిందన్నారు. ఎక్కడా లేనివిధంగా చెత్త సేకరణ పన్ను ద్వారా భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తుందని తెలిపారు.

ఏలూరు టౌన్ : బడ్జెట్‌లో చేనేత రంగానికి రూపాయి కూడా కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం మొండి చేయి చూపిందని, కనీసం రూ.రెండువేల కోట్లు కేటాయించి చేనేతరంగాన్ని ఆదుకోవాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాసారత్నకుమార్, పిచ్చుక ఆదిశేషు తెలిపారు. స్థానిక ఆర్ఆర్ పేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగమని, ప్రత్యక్షంగా రెండు లక్షల మగ్గాలు కలిగి పరోక్షంగా ఉపవృత్తుల ద్వారా రెండు లక్షల మందికి ఉపాధి కల్పిస్తుందని ఇంతటి ప్రాధాన్యత కలిగిన రంగాన్ని విస్మరించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

జంగారెడ్డిగూడెం : బడ్జెట్ అంకెల గారడీగా ఉందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు విమర్శించారు. బిసిల సంక్షేమం కోసం రూ.38,605 కోట్లు కేటాయించినట్లు గొప్పగా చెబుతున్నారని, కానీ ఈ నాలుగేళ్లలో ఒక్క రూపాయి కూడా బిసిల సంక్షేమం కోసం ఖర్చు చేశారా అని ప్రశ్నించారు.

నూజివీడు : అంకెల గారడీగా రాష్ట్ర బడ్జెట్ ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. బడ్జెట్లో రెవెన్యూ లోటు రూ.22,316 కోట్లు పేర్కొన్న బుగ్గన ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మామిడి పంటకు నష్టం వాటిల్లకుండా శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖాధికారులు చెప్పే సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారి పివిఎస్.రవికుమార్ చెప్పారు. జిల్లాలో వర్షాల హెచ్చరిక నేపథ్యంలో మండలంలోని బోర్వంచ గ్రామంలోని మామిడి తోటలను ఆయన శుక్రవారం ఉద్యానవన శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. మామిడి, కూరగాయల సాగు రైతులను పంట నష్టం కాకుండా అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు మామిడి పంట అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో రైతుల వద్దకు వెళ్లి అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడులోని మామిడి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాధారాణి, ఉద్యానవన అధికారి హేమ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చాట్రాయి : ఈ నెల 18 ,19 తేదీల్లో తుపాను ప్రభావం వల్ల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ అధికారి శివశంకర్ తెలిపారు. మండలంలో ఎనిమిది ఎకరాల మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు పొత్తులను విరవకుండా ఉండాలని సూచించారు. వర్షపు నీరు కాలువ ద్వారా బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

హెచ్3 ఎన్2 వైరస్‌పై భయాలొద్దు : డిఎంహెచ్ఒ ఆశ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

హెచ్3 ఎన్2 వైరస్ పట్ల ఎవరూ భయపడనవసరం లేదని, సాధారణ వైద్యం ద్వారా దానంతట అదే తగ్గిపోతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.ఆశ సూచించారు. స్థానిక ఏలూరు లంబాడిపేట నాలుగో డివిజన్ కార్పొరేటర్ డింపుల్ జోషి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ డింపుల్ జోషి రషీకుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

చింతలపూడి అభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి - చింతలపూడి

మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపిపి రాంబాబు అన్నారు. మండలంలోని రాఘవపురం, ఎండపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లను, ఆర్‌సిఎం పాఠశాలను, యండవల్లి సచివాలయాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్లో చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మోహన్‌రావు పాల్గొన్నారు.

19న ఎపిఆర్‌పిఎ రెండో మహాసభ

ప్రజాశక్తి - ఏలూరు

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రెండో మహాసభ జయప్రదం చేయాలని ఎపిఆర్‌పిఎ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజిఎంఆర్ కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగిన పెన్షనర్స్ సమావేశంలో కృష్ణారావు మాట్లాడారు. ఎపిఆర్‌పిఎ రెండో మహాసభ కాకినాడలో ఈ నెల 19వ తేదీన జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని ఇపిఎఫ్ 95 పెన్షన్ దారులు హాజరు కావాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

ముదినేపల్లి :ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని గురుజ, ముదినేపల్లి పిహెచ్‌సిల్లో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, లోడిదలంక, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 — తేది.17-03-2023

కలిదిండి మండలం, లోడిదలంక గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు లోడిదలంక గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 24-03-2023వ తేదీన ఉదయం 11 నుండి 12 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 12.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	స్వీపర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	ట్యాంక్ వాచర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **బండి సత్యనారాయణ, సర్పంచ్**, లోడిదలంక, కలిదిండి మండలం
సం/- **వై.చిరంజీవిరావు, పంచాయతి కార్యదర్శి**, లోడిదలంక, కలిదిండి మండలం

పన్ను బకాయిలకు వడ్డీ రాయితీ

ఏలూరు టౌన్ :ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నుల బకాయిలపై వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ వివరాలను అధికారులతో కలిసి ప్రాతిపదికల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలో పన్ను బకాయిలు దాదాపు రూ.25 కోట్ల వరకూ ఉన్నాయని, వీటికి వడ్డీ 15 కోట్ల రూపాయలతో మొత్తం బకాయిలు రూ.40 కోట్ల వరకూ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ రాయితీతో ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఇప్పటివరకూ చెల్లించాల్సిన బకాయిల మొత్తాన్ని ఈ నెల 31వ తేదీలోగా చెల్లించిన వారికి మాత్రమే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. గత మూడేళ్లుగా కోవిడ్ పరిస్థితుల కారణంగా ప్రజలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో సిఎం జగన్ వడ్డీ రాయితీ ఇస్తూ నిర్ణయం తీసుకుని జిఒ 34 విడుదల చేశారన్నారు.

పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

చింతలపూడి :యండవల్లి పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని సర్పంచి యడ్ల మోహన్ అన్నారు. మండలంలోని యండపల్లిలో శ్మశానవాటిక నిర్మాణ పనులను ఎంపిపి రాంబాబు, సర్పంచి మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యండపల్లి గ్రామంలో 2019 నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డును ఎంఎల్‌ఎ, ఎలిజా సహకారంతో రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపిపి రాంబాబు తెలిపారు.

MUNICIPAL CORPORATION, ELURU


e-PROCUREMENT TENDER NOTICE No. 207-222/GGMP-Grant, GGMP - Mpl. Funds & General /2022-23, Dated: 16-03-2023

The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Providing CC Roads, CC Drains, Conversion of Existing Building into Ward Secretariat, Improvement to the Fire Station Center, Construction of Multipurpose Community Hall, Providing Borewells, Construction of Shed for Office Room Hindu Burial Ground, Providing Bathing Ghats, Providing Plantation, Minor Repairs to NTR Park, Improvement of Burial Grounds, Compost Yard and Parks at Various Places in Municipal Corporation, Eluru"** Total No of works is 16 with an amount of **Rs.121.11 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 18-03-2023. Last date of receipt of tenders is 27-03-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)

Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru

నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సత్యప్రకాష్



బార్ అసోసియేష్ నూతన కార్యవర్గం

నూజివీడు :నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఇందుపల్లి సత్యప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది ఎల్.రాజారావు వ్యవహరించారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాణిమేకల సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా మడుపల్లి మధురవిశంకర్, జాయింట్ సెక్రటరీగా అక్కినేని వెంకటరామకుమారి, ట్రెజరర్‌గా మల్లవల్లి రమేష్, లైబ్రేరియన్‌గా పొన్నంపల్లి దుర్గారావు, ఉమెన్ రిప్రజెంటేటివ్‌గా ఎన్‌విఎన్‌కె.దుర్గాపద్మాంజలిలను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన భారత అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి సత్యప్రకాష్, అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు, పలు ప్రజా సంఘాల నేతలు, సామాజికవేత్తలు అభినందించారు.

బడ్జెట్‌లో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు నిరాశ : సిపిఎం

జంగారెడ్డిగూడెం :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ కార్మికులకు, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు నిరాశ మిగిల్చిందని సిపిఎం మండల కమిటీ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కమిటీ సభ్యులు జి.సూర్యకిరణ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం.జీవరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ రాష్ట్రంలో ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్డున పడుతున్నారన్నారు. ఇటీవల కేటాయించిన బడ్జెట్‌లో పోలవరం నిర్వాసితులకు, నిరుద్యోగులకు, ఉపాధి కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జోడే సూర్యచంద్రం, అందుగుల ప్రభాకరరావు, పి.సూర్యరావు, బి.నాని, సిహెచ్.లక్ష్మీనారాయణ, ఎన్.నాగరాజు, జి.రాంబాబు పాల్గొన్నారు.

5న చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు

కొయ్యలగూడెం :కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమంలో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య పిలుపునిచ్చారు. కొయ్యలగూడెంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఆధ్వర్యంలో నక్క కృష్ణవేణి, డి.హైమావతి అధ్యక్షతన శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం చలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేశారు.

వికలాంగునికి ట్రై సైకిల్ అందజేత

భీమడోలు :వికలాంగునిగా మారి నిస్సహాయ స్థితిలో ఉన్న రిక్షా కార్మికుడిని ఆదుకునేందుకు భీమడోలు మానవత శాఖ ఆధ్వర్యంలో దాతలు ముందుకు వచ్చారు. పొలసానిపల్లిలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మానవతా బృందం దాతల తరపున సదరు రిక్షా కార్మికునికి రూ.పది వేల విలువైన ట్రై సైకిల్‌ను అందించినట్లు మానవత జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధరరావు తెలిపారు. భీమడోలు రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ రామిశెట్టి రాంబాబు, నాగలక్ష్మి దంపతులు ట్రై సైకిల్ నిమిత్తం రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని మానవత సంస్థకు అందించారు. దీంతో మానవత సభ్యులు ట్రై సైకిల్‌ను కొనుగోలు చేసి భాదితునికి అందించారు.

నీటి వినియోగంపై అవగాహన

బుట్టాయగూడెం :మండలంలోని కంద్రికగూడెంలో ఐటిసి-ఎంఎస్‌కె బైఫ్ సంస్థ ఆధ్వర్యంలో నీటి వినియోగంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయ శాఖ ఎడి బుజ్జిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిసి - ఎంఎస్‌కె బైఫ్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

టి.నరసాపురం :గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి ఎన్‌టి.స్వామి తెలిపారు. మండలంలోని కేతవరం, ఎపిగుంట, బండివారిగూడెం గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణపై థర్డ్ పార్టీ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను థర్డ్ పార్టీతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

గణపవరం :మండలంలోని సరిపల్లి సచివాలయం వద్ద గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 63 మంది వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. 63 మందికి కళ్లజోళ్లు అవసరమని డాక్టర్ ఐ.శ్రీనివాస్ చెప్పారు. కళ్లజోళ్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అనంతరం పలుచోట్ల డ్రై డే నిర్వహించారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

పోలవరం :జర్నలిస్టుల సమస్యలపై ప్రతిఒక్కరూ ఏకతాటిపై పోరాడాలని, సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో మెలగాలని అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద ప్రెస్‌క్లబ్ తొలి వార్షికోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు. వృత్తిపరంగా అధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రతిఒక్కరూ ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రజల నాడి టిడిపి వైపే : ముద్దరబోయిన

నూజివీడు :ప్రజల నాడి టిడిపి వైపే ఉందని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. రెండు ఎంఎల్‌సి స్థానాలు సాధించడంపై నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేక్‌ను కట్ చేసి టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, కౌన్సిలర్ తిరుమలసెట్టి సాధన లక్ష్మి స్రవంతి పాల్గొన్నారు.

పోలవరం :రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చంద్రన్న సుపరిపాలన చూస్తారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. ఆయన నివాసం వద్ద శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఉత్తరాంధ్ర ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేసిందన్నారు. అనంతరం పోలవరం మండల కేంద్రంలో బిసి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త షేక్ కాజా, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నూతనగూడెం గ్రామానికి చెందిన సిద్ధన రాంబాబు, జల్లేపల్లి వేణులను పరామర్శించారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

భీమడోలు :భీమడోలు గ్రామపంచాయతీ ఏరియాలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్య తీర్చేందుకు ట్రాన్స్ కో అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో సుమారు 700 సర్వీసులకు సేవలు అందిస్తున్న వంద కిలోవాట్లు, 63 కిలోవాట్లు సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు అదనంగా మరొక 40 కెవి సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ పవర్ సప్లై పథకం కింద శుక్రవారం అమర్చినట్లు ట్రాన్స్ కో భీమడోలు ఎఇ రామస్వామి తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

భీమడోలు :మండలంలోని పొలసానిపల్లిలో పేకాట శిబిరంపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో టాస్క్‌ఫోర్స్ సిఐ కృష్ణధనరాజు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎస్.అల్లూరయ్య శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1.23 లక్షల నగదు, నాలుగు మోటర్ సైకిళ్లు, పేకాట ఆడేందుకు వినియోగించే 175 కాయిన్స్ స్వాధీన పర్చుకున్నట్లు సిఐ తెలిపారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

ముసునూరు :రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రెండు రోజుల క్రితం మండలంలోని చింతలవల్లిలో ఆటో బోల్తా పడి రమణక్కపేటకు చెందిన రవి గాయాలపాలై నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దస్తావేజులు పోయినవి

ప్రస్తుతం ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, న్యాయంపల్లి గ్రామ కాపురస్తులైన పరసా నాగరాజు, తండ్రి: రాటాలు అను నాకు కామవరపుకోట మండలం, ఉప్పలపాడు గ్రామ పరిధిలో **దాక్యుమెంటు నెం. 2993/2017 దీని లింక్ దాక్యుమెంటు నెం. 2459/2013 మరియు దాక్యుమెంటు నెం. 1637/2018 దీని లింకు దాక్యుమెంటు నెం. 2994/2017** అను నెంబర్లు గల దాక్యుమెంట్లు ది.06-03-2023వ తేదీ జిరాక్సు నిమిత్తం న్యాయంపల్లి గ్రామం మా ఇంటి వద్ద నుండి పెదవేగి గ్రామంనకు బైక్‌పై తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పరసా నాగరాజు, తండ్రి: రాటాలు, న్యాయంపల్లి, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా. సెల్: 63005 23334

ప్రకటన

మహారాజశ్రీ తణుకు 1st అడిషనల జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

O.S. No. 621/2021

Between:
వాది: మల్లిడి చంద్రమోహన్ వెంకటరెడ్డి
ప్రతివాది: ఏరువాక పార్వతి, W/o. బాబి, 35 సం॥లు, డో.నెం. 2-23-18/3, మసీదుపేట, ఎలిమెంటరీ స్కూలు దగ్గర, వెటర్నరీ హాస్పటల్ రోడ్డు, తాడేపల్లిగూడెం టౌన్, మండలము, తాడేపల్లిగూడెం JCJ.

పై నెంబరు దావా నందు మరియూ తోడజప్తు కోరుచూ దాఖలు చేసిన I.A. 803/21 పిటీషను నందు ప్రతివాది రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Substitute of Service ద్వారా అమలు నిమిత్తము **ది. 06-4-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
వి.ఎన్.శ్రీనివాసరెడ్డి
వాది తరపు అడ్వకేట్
తణుకు 18-3-23 — తణుకు, సెల్:9441035648

In The Court Of The Hon'ble Addl. Senior Civil Judge :: Eluru

I.A.No. 931/2022 in O.S.No. 219/2009

Between:
Tammana Vijaya Kumari ...*Petitioner /Plaintiff*
AND
Golla Panduranga Rao (Died) and Others ...*Respondents /Defendants*

TO:
R-15: Golla Jyothi Lakshmi, D/o. (Late) Venkateswara Rao, D.No. 5-45, Pothunuru Village, Denduluru Mandal, W.G.Dist.

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు 15వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం పలుమార్లు నోటీసులు ఆర్డరు వేసినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున మీయొక్క హాజరు నిమిత్తం **ది.31-03-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు వాయిదా వేసియున్నారు.** కావున మీరు స్వయంగా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున పై నెంబరు పిటీషను పరిష్కరింప బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

G.V.ANAND KUMAR
Advocate, God's Villa, Ashok Nagar, Eluru.
Cell: 98484 27001, 79891 19214

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 291/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
Vs
Borra Murraju, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. బొర్రా ముర్రాజు, S/o. మాణిక్యం, హిందువు, పురుషుడు, 67 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. వేముల యర్రయ్య, S/o. సూరన్న, హిందువు, పురుషుడు, 55 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 300/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), ...*Plaintiff*
Vs
Borra Srilakshmi, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. బొర్రా శ్రీలక్ష్మి, W/o. వెంకటలక్ష్మి, హిందువు, స్త్రీ, 57 సం॥లు, డో.నెం. 5-21/ఎ, అడవిపాలెం, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. తొంట శ్రీనివాసరావు, S/o. రామారావు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, శంభునిపేట, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the I Additional Junior Civil Judge, Tanuku

O.S. 304/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
Vs
Peethani Durgabhavani, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. పీతాని దుర్గాభవాని, W/o. సత్యమూర్తి, హిందువు, స్త్రీ, 46 సం॥లు, డో.నెం. 6-52, అడవిపాలెం, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. వేముల సూర్య వంశీధర, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 42 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 21-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 294/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
Vs
Thonta Krishnarao, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట కృష్ణారావు, S/o. చిన వెంకన్న, హిందువు, పురుషుడు, 57 సం॥లు, డో.నెం. 24-2-32/1, శంభునిపేట, పాలకొల్లు, పాలకొల్లు JCJC.
2. వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం. 27-4-18, BC Tank వీధి, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

గ్రామపంచాయతీ కార్యాలయం, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 — తేది.17-03-2023

కలిదిండి మండలం, ఎస్.ఆర్.పి.అగ్రహారం గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు ఎస్.ఆర్.పి.అగ్రహారం గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 21-03-2023వ తేదీన ఉదయం 1 నుండి 2 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 2.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	స్వీపర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	ట్యాంక్ వాచర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **పరసా వెంకటస్వామి, సర్పంచ్**, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం
సం/- **జి.శివన్నారాయణ, పంచాయతి కార్యదర్శి**, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం

గ్రామపంచాయతీ కార్యాలయం, కొండంగి, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 — తేది.17-03-2023

కలిదిండి మండలం, కొండంగి గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు కొండంగి గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 21-03-2023వ తేదీన ఉదయం 11 నుండి 12 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 12.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	కొండంగి ఫిట్టర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	యడవల్లి ఫిట్టర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **శ్రీమతి తిరుమలశెట్టి జ్యోతి, సర్పంచ్**, కొండంగి, కలిదిండి మండలం
సం/- **జి.శివన్నారాయణ, పంచాయతి కార్యదర్శి**, కొండంగి, కలిదిండి మండలం

గ్రామపంచాయితీ కార్యాలయము - గరగపర్రు

రి.క.నెం. 21/2023 — తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గరగపర్రు గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి 31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.25-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తులు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు 5 పోస్టులు	రూ.50/-లు
2.	రక్షత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ.50/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు
4.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
5.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ.50/-లు
6.	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
7.	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ.50/-లు
8.	స్టేషనరీ సామాన్లు సప్లయ్	రూ.50/-లు
9.	సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **కానూరి రాజేష్ కుమార్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, గరగపర్రు
పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

గ్రామపంచాయితీ కార్యాలయము - కుముదవల్లి

రి.క.నెం. 21/2023 — తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, కుముదవల్లి గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి 31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.25-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తులు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు 8 పోస్టులు	రూ.50/-లు
2.	రక్షత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ.50/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు
4.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
5.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ.50/-లు
6.	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
7.	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ.50/-లు
8.	స్టేషనరీ సామాన్లు సప్లయ్	రూ.50/-లు
9.	సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **కానూరి రాజేష్ కుమార్ (ఇన్‌ఛార్జ్)**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, కుముదవల్లి,
పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

గ్రామపంచాయితీ కార్యాలయము, పెన్నాడ అగ్రహారం

పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా

రి.క. నెం. /2023 — తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం గ్రామంకి 2022-2023 సం॥నకు అనగా ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ షెడ్యూల్‌లో ఉదహరించిన వివిధ పనులు కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు మరియు వివిధ రకములైన సామాగ్రి సరఫరా చేయు నిమిత్తం ది. 24-03-2023వ తేదీన మధ్యాహ్నం గం॥ 3.00 ని॥లకు సీల్డు టెండరు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం గం॥ 4.00 గం॥లకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన ఆయా టెండరు డిపాజిట్‌లు చెల్లించి అదేవిధముగా ఒక్కొక్క పోస్టునకు టెండరు దాకలు చేయవలెను. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండరు డిపాజిట్ చెల్లించి రశీదు జతపరచవలెను. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చు.

వ.నెం.	షెడ్యూలు	పోస్టులు	కాలపరిమితి	టెండరు ధరావతు
1	PWS స్కీము పంపు ఆపరేటర్	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
2	PWS స్కీము ట్యాంక్ వాచరు	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
3	ఎలక్ట్రీషియన్	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
4	గ్రీన్ అంబాసిడర్లు	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
5	ప్రజారోగ్య సామానులు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
6	PWS స్కీము విడిభాగములు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
7	ఎలక్ట్రికల్ విడిభాగములు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
8	స్టేషనరీ సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
9	ఫెర్రిక్ ఆలం సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00

సం/- **శ్రీమతి చిల్లా అనూష**, గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా
శ్రీమతి కె.లక్ష్మి, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా